శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కేంద్రీయ విద్యాలయాలను పీఎం పోషన్ పథకం కిందకు చేర్చండి

- కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపీ వేమిరెడ్డి
- కొత్తూరు వద్ద ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ఎన్‌సిసి మంజూరు చేయండి
- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం



**నెల్లూరు రూరల్, జూలై 23, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాలను పీఎం పోషన్ పథకం కిందకు తీసుకురావాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అలాగే నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గం కొత్తూరు సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ఎన్‌సిసియూనిట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఇందుకు సంబంధించి వినతి పత్రాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా స్థాపించబడిన ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. అయితే, ఈ సంస్థలు ప్రస్తుతం ప్రధానమంత్రి పోషన్ శక్తి నిర్మాణ్ (పిఎం పోషన్) మధ్యాహ్న భోజన పథకం యొక్క ప్రయోజనాలను పొందడం లేదని తెలిపారు. పాఠశాలకు వెళ్లే పిల్లల పోషకాహార అవసరాలు, ఆరోగ్యం మరియు విద్యకు సమాన ప్రాప్యత కోసం ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని, ఆంధ్రప్రదేశ్‌లోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలను వీలైనంత త్వరగా పిఎం పోషణ్ పథకం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. అలాగే నెల్లూరు జిల్లా కొత్తూరులో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యూనిట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థలో 710 మంది విద్యార్థులు చదువుతున్నారని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని పెంపొందించడంలో విదిద కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విదిద వల్ల విద్యార్థులకు అవసరమైన సైనిక శిక్షణ అందించడం, వారిని సాయుధ దళాలలో చేరడానికి ఉపకరిస్తుందని తెలిపారు. ఈ పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్‌ను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని కోరారు. అందువల్ల వీలైనంత త్వరగా ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు.

## నమ్ముకున్న కార్యకర్తకు సొంత నిధి ద్వారా ఏటా రూ.10 కోట్లు

- నా విజయానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటా
- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటా
- ఇటు కార్యకర్తలు అటూ ప్రజా సంక్షేమమే నా లక్ష్యమన్న మంత్రి నారాయణ
- కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి





**నెల్లూరు, జూలై 23, ప్రభాతవార్త - వైద్యం** పార్టీని నమ్ముకుని.. సార్వత్రిక ఎన్నికల్లో తన వెంట నడిచి పార్టీ కోసం కష్టపడిని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సొంతనిధుల నుండి కార్యకర్తలకు ఏటా రూ.10 కోట్లు లెక్కన 5 సంవత్సరాలకు 50 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుండి బుధవారం 175 మంది 45 లక్షల రూపాయల చెక్కులను మంత్రి నారాయణ సతీమణి రమాదేవితో కలిసి గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నగర సమగ్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నామని, ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్వీపింగ్ మిషన్‌లతోనే ఇకపై రోడ్లు శుభ్రం చేస్తామన్నారు. 28 స్వీపింగ్ మిషన్‌లను కార్పొరేషన్‌కి ఇవ్వడం జరిగిందని, సిటీలో 5 వేల మందికి ఇంటి పట్టాలు ఇప్పించాలన్నదే నా లక్ష్యం అని అన్నారు. మంచినీటి ప్రాజెక్టుకు రూ.120 కోట్లు మంజూరు అయ్యాయని, డిసెంబర్ కల్లా సంగం బ్యారేజ్ నుంచి ప్రతి ఇంటికి మచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. డ్రైన్ల మరమ్మత్తులు, కొత్త డ్రైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, 50 కోట్లతో మేజర్ కెనాల్స్ రివిట్ మెంట్ పనులు ప్రారంభిస్తామన్నాని, అభివృద్ధి పనుల్లో ఆక్రమణ దారులకు ఎవరు ఒత్తాసు పలకొద్దని మంత్రి తెలిపారు. ఖజానా ఖాళీ అయినా అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు. ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడుతూ మంత్రి నారాయణ సార్ మాటల మనిషి కాదని, చేసింది చెప్పుకొనే వ్యక్తి కూడా కాదని, అనుకున్న పని చేసి తీరుతారని మంత్రి సతీమణి రమాదేవితెలిపారు. విమర్శలకు అభివృద్ధితో తిప్పికొడతారని ఆంధ్రకి 5 స్వచ్ఛ అవార్డులు సాధించిన ఘనత మంత్రి నారాయణ సార్కే దక్కుతుందన్నారు. నారాయణ హాస్పిటల్స్‌లో చికిత్సపై వచ్చే కార్యకర్తలకి అండగా నిలుస్తున్నారని, వీఆర్సీ ని అంర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని, భవిష్యత్తులో మరిన్ని స్కూల్స్‌ని అదే తరహాలో ఆధునీకరించబోతున్నారని ఆమె తెలిపారు. పిల్లా పెద్ద ఆరోగ్యం కోసం ఆలోచించి అడుగులు వేస్తున్నారని పార్కులను ఆధునీకరించి అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నామన్నారు. నారాయణసార్ ఆధ్వర్యంలో మరెన్నో అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సతీమణి రమాదేవి తెలిపారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, నారాయణ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే నారాయణ అని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ అన్నారు. సిటీ నియోజకవర్గ స్లోగన్ ఇదే అని.. నారాయణ మంత్రమే అభివృద్ధి తంత్రం అన్నారు. నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నారాయణ సార్ లాంటి నేతను ఇప్పటి వరకు నా జీవిత చరిత్రలో చూడలేదన్నారు. ఏడాదికి 10 కోట్ల సొంత నిధులతో నారాయణ సార్ దంపతులు కార్యకర్తలకు సహాయం అందిస్తున్నారని, నారాయణ సార్‌కి 2009 ఎన్నికల్లో లక్షా మెజార్టీ ఇచ్చి కృతజ్ఞత తెలుపుదామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు "పి4"లో భాగస్వాములు కండి

- కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్ జులై 23 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ ) కార్యక్రమంలో సంపన్న కుటుంబాలకు చెందిన వారు భాగస్వాములు కావాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. పి 4 కార్యక్రమం అమలులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ఎన్జీవోల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పి 4 కార్యక్రమ అవగాహనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన బ్రోచర్లను ఎన్జీవోలతో కలిసి కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు స్వర్ణాంధ్ర విజన్ 2047 క్రింద రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా 10 మార్గదర్శక సూత్రాలు పెట్టుకుందని తెలియజేశారు. వాటిలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, బలహీన కుటుంబాల కోసం బలమైన సంక్షేమ వ్యవస్థ ద్వారా మద్దతు ఇవ్వడం, వెనకబడిన వర్గాల వారికి సంపన్నులు సాధికారతను కల్పించే పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం అని వివరించారు. జీరో పావర్టి పి4 విధానం ద్వారా 2029 నాటికి సంపన్నులను (మార్గదర్శి), వెనుకబడిన వారిని (బంగారు కుటుంబాలు) పేదరికం నుండి నిర్మాణాత్మకమైన, విస్తరింప చేయదగ్గ నమూనా ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. వివిధ రూపాల్లో సహాయం అందించనున్న మార్గదర్శికి, బంగారు కుటుంబానికి మధ్య ప్రభుత్వం సంధానకర్తగా నిలిచి చిన్న వ్యాపారాలకు ఆర్థిక చేయూత, విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్, ప్రొఫెషనల్ నెట్వర్క్ లకు అనుసంధానం చేయడం, సాంకేతిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, సూక్ష్మ సాగునీటి పారుదలను అందించడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం, విద్యార్థులకు స్కాలర్షిప్ కల్పించడం, వైద్య చికిత్సలకు నిధులు సమకూర్చడం, అనాధాశ్రమాలకు అభ్యాస సాధనాలను సమకూర్చడం తదితర కార్యక్రమాలను నిర్వహించనుందని కమిషనర్ ప్రకటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వారందరూ మార్గదర్శకులుగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దారని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, వివిధ ఎన్జీవోలకు చెందిన ప్రతినిధులు, మార్గదర్శిలు, స్వర్ణాంధ్ర విజన్ సిటీ,రూరల్ సభ్యులు పాల్గొన్నారు.



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూలై 23, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 5054 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 27.520టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350ఎన్ఎఫ్‌సికి 320, పెన్నా డెల్టాకు 3300, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 90.849 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# వాడి వేడి గా జిల్లా సమీక్షా సమావేశం జిల్లా సమీక్షా సమావేశం హాజరైన మంత్రులు,ఆనం ఫరూక్, నారాయణ







**నెల్లూరు కలెక్టరేట్, జులై 23, ప్రభాతవార్త** నెల్లూరు జడ్పీ కార్యాలయంలో జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, నారాయణ పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, జడ్పీ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్ చైర్మన్‌గా స్వర్ణాంధ్ర 2047 డివిపి అండ్ పి4 ఇనిషియేటివ్, జిల్లా అభివృద్ధి రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అవసరమైన మార్పులు తీసుకుని వచ్చి రైతులు అన్ని రకాలుగా సహకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన హెల్పర్లు మరియు అంగన్వాడి వర్కర్లను నియమించడం జరుగుదానికే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పి 4 విధానంపై జిల్లా అధికారులందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు అంతేకాకుండా జిల్లాలో 1,06,800 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని 2,84,000 మంది ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారని తదనుగుణంగా 1825 మంది మార్గదర్శకులుగా ఉంటూ 25వేల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు.

**ఇంచార్జి మంత్రి ఫారుక్ మాట్లాడుతూ**

జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో తొలిత వ్యవసాయ శాఖ పై సమీక్షించవలసిందిగా సూచించారు. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. దీనిపై పలువురు శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, ప్రశాంతి రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తదితరులు లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ అగ్రికల్చర్ అసిస్టెంట్ లో విషయంలో రేషనలైజేషన్ ప్రక్రియ ప్రకారం చర్య చేపట్టడం జరిగిందని అవసరమైన ప్రదేశాలలో వ్యవసాయ సహాయకుల ను డిప్యుటేషన్ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు. శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు అడిగిన ప్రశ్నలకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ కరేడు వద్ద నిర్మించ తలపెట్టిన ఇండో సోల్ కంపెనీకి సంబంధించి 4,800 ఎకరాలు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని మిగతా వారి జీవనోపాధికి ఎటువంటి ఆటకం ఉండదని తెలిపారు. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ జిల్లాలో యూరియా కొరత లేదని అవసరమైన మేర ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. కొందరు రైతులు ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారని అలా కాకుండా అవసరం మేర యూరియాను వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా జగనన్న ఇల్లు కేటాయింపులలో కొత్తగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులందరికీ ప్రభుత్వ నిబంధన మేరకు గృహాలను కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఇరిగేషన్ శాఖ పై సమీక్ష జరపాలని సూచించారు. తదనుగుణంగా ఇరిగేషన్ అధికారులు ఆ శాఖకు సంబంధించి వివరాలను కమిటీకి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో సూచించినట్లు సాగు నీటిని కేటాయించడం జరిగిందన్నారు ఇప్పటివరకు 23 టీఎంసీల నీటిని వినియోగించడం జరిగింది అని తెలిపారు. రానున్న రెండు మూడు నెలలలో మరింత నీరు చేరుతుందని తెలిపారు. అనుకూల వాతావరణం దృష్ట్యా ఎస్సార్ బీసీ మరియు కుందూరు నుండి పెన్నా నదికి నీరు చేరుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు. ఇరిగేషన్ విషయమై శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాల పై మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి మరియు ఇతర ప్రాంతాలలో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కమిటీకి వివరించారు. ఉదయగిరి శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలపై అధికారులు స్పందిస్తూ సబ్ కనాల్స్ పటిష్ట పరచడం జరుగుతుందని తదనుగుణంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. సాగునీరు ఎక్కడ వృధా కాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

**శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ**

సర్వేపల్లి రిజర్వాయర్‌ను పటిష్టపరచవలసిన అవసరం ఉందని కమిటీ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ సర్వేపల్లి రిజర్వాయర్ ను పటిష్టపరిచే విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అవసరమైన చోట ఓ అండ్ యమ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జలజీవిని మిషన్ హౌస్ సైట్స్ ఫర్ ఆల్ జగనన్న ఇల్లు విషయమై సరైన నిర్ణయం తీసుకొని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత లేని వారిపై వెరిఫికేషన్ సర్వే నిర్వహిస్తున్నామని కొత్తవారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 166 మంది హెల్పర్లు మరియు 50 మంది అంగన్వాడీ వర్కర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.

**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ**

ఆగస్టు 2, 3 తారీకులలో ఆత్మకూరులో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సుమారు 60 కంపెనీలు ఎందుకు వచ్చాయని తద్వారా 1300 నుంచి 1400 వరకు అపాయింట్మెంట్ లెటర్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటిఐ, పాలిటెక్నిక్ తదితరులు ఉండవచ్చని ఈ కార్యక్రమంలో నైపుణ్యత శిక్షణాభివృద్ధి సంస్థ కూడా ఉంటుందన్నారు. సుమారుగా 200 నుంచి 300 వరకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు ,శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్ ,సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి ,ఇంటూరి నాగేశ్వరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపిఆర్ కృషితో సాకారం కానున్న కార్మికుల కల

- కార్మికుల సంక్షేమం, భరోసా ఇచ్చేలా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం
- టెండర్లు ఆహ్వానించాలని కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- అన్ని అనుమతులు, స్థల సేకరణ పూర్తయ్యాయని వెల్లడి
- హాస్పిటల్ పూర్తయితే వేలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు ఎంతో మేలు



**నెల్లూరు రూరల్, జూలై 23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వారికి భరోసానిచ్చేలా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నెల్లూరు జిల్లా కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని గత ఏడాది కాలంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ను పలు దఫాలుగా ఎంపీ వేమిరెడ్డి కలిసారు. బుధవారం కేంద్రమంత్రిని మరోసారి కలిశారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మనసుఖ్ మాండవీయను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులను, స్థల పరిశీలన పూర్తయిన వివరాలను మంత్రికి వివరించారు. నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. ఆసుపత్రికి ఇప్పటికే తగిన స్థలాన్ని గుర్తించామని, అదనంగా, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం 1 ఎకరా భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఈ స్థలాలు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని, సంబంధిత అధికారుల తనిఖీలు కూడా సక్రమంగా పూర్తయ్యాయన్నారు. నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు వల్ల శ్రామిక వర్గ జనాభాకు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో అసంఘటిత రంగంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న కార్మికులకు ఒక వరం అవుతుందని, ఈ సౌకర్యం నాణ్యమైన వైద్య సంరక్షణను పొందేందుకు శ్రామిక శక్తి వారి కుటుంబాల మొత్తం సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ఎంతో దోహదపడుతుందని వెల్లడించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- అడుగడుగునా మంగళహారతులతో మహిళల అపూర్వ స్వాగతం
- సూపర్‌సిక్స్‌లో 80శాతం హామీలు అమలు చేశాం
- ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి
- మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన ఒన్ క్లాస్ ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయింది
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, జులై 23, ప్రభాతవార్త** ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మైపాడు(కృష్ణాపురం), కొరుటూరు(కొలిమిట్లపాలెం), సోమరాజుపల్లి, మొత్తలు గ్రామాలలో పర్యటించారు. స్థానిక టీడీపీ, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు , దీపం -2, మత్స్యకారసేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేశామన్నారు. గంగపుత్రులు గతంలో 10వేలు ఉన్న వేట నిషేధ భృతిని కూటమి ప్రభుత్వం రూ.20వేలకు పెంచి వేట నిషేధ కాలంలో అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఫిషరీస్ అధికారులతో మాట్లాడి అర్హులై ఉంది మత్స్యకార సేవలో రాని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు. వారిని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తనను అమ్మలా, అక్కలా ఆదరించి తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేల రూపాయల ఆర్థిక సాయం అందించడంతో పాటు ఆగష్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్లు ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రిలోకేషన ప్రత్యేక శ్రద్ద తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికులకు జరుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రస్తావించారు. రానున్న నాలుగేళ్లలో కోవూరు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, లాంటి మౌలిక సదుపాయాలతో పాటు పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, పిఎల్ రావు, చెన్నయ్య, చంద్రమోహన్‌రెడ్డి, ఈదూరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుశిక్షితులైన కార్యకర్తలే టిడిపి బలం

- కార్యకర్తే అధినేత అన్న లోకేష్ నినాదం నాకు ఆదర్శం
- ఏడాది కాలంలో కూటమి పాలనలో సాధించిన విజయాలను
- గడప గడపకు చేర్చిన కార్యకర్తలకు అభినందనలు
- సామాజిక సేవా కార్యక్రమలా ఇంటింటికి తెలుగుదేశం విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు.
- కొత్త, పాత సమన్వయంతో ఐకమత్యంగా వుండండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు, జూలై 23, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. టిడిపి శ్రేణులు 1 లక్ష 20 వేల ఇళ్లకు తిరిగి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాయలను చేరవేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కనుపర్తిపాడు లోని విపిఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ఉద్వేగభరితంగా ప్రసంగించారు. కార్యకర్తే అధినేత అన్న లోకేష్ నినాదమే తనకు ఆదర్శమన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు సుశిక్షితులైన సైనికులు అని నిరూపించుకున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఏడాది కాలంలో కూటమి పాలనలో సాధించిన విజయాలను గడప గడపకు చేర్చడంలో అంకితభావంతో పని చేసిన పార్టీ శ్రేణులను ఆమె అభినందించారు. ప్రభుత్వ లక్ష్యాలను చంద్రబాబు నాయుడు విజన్‌ను ప్రజలకు వివరించి పార్టీకి ప్రభుత్వానికి వారధిలా నిలిచారని ప్రశంసించారు. సుపరిపాలనలో తొలిఅడుగు "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యిదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. అధికారం చేపట్టిన 13 నెలల కాలంలో సభ్యత్వ నమోదు మొదలు బూత్ లెవల్ కన్వీనర్ నుంచి మండల పార్టీ అధ్యక్షులు దాకా నియామకాలు చేసుకొని క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేసుకున్న క్రమాన్ని ఆమె పార్టీ శ్రేణులకు వివరించారు. కొత్త, పాత సమన్వయంతో ఐకమత్యంగా ముందుకు సాగాలని హితోపదేశం చేశారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు పెట్టినా వెనకడుగు వేయకుండా జండా మోసిన కార్యకర్తల త్యాగాలను విస్మరించన్నారు, పార్టీలో సీనియర్లకు సముచిత గౌరవం యిస్తానన్నారు. తనకు ఎవరి పట్ల వివక్ష లేదని అందరూ సమానమేనన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాటలు కార్యకర్తల్లో ఉత్సాహం నింపాయి. ఎవరు నిరుత్సాహ పడొద్దని కార్యకర్తలే పార్టీకి పునాది అని చాటి చెప్పిన మీ త్యాగాలను గుర్తించి పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు దశల వారీగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ యిచ్చారు. కార్యకర్తలకు ఏ సమస్య వున్న నిస్సంకోచంగా తన దృష్టికి తేవాలని కోరారు. తెలిసో తెలియకో తన వల్ల ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే మన్నించాలన్న ఆమె మాటలతో కార్యకర్తలు ఉద్వేగానికి లోనయ్యారు. నిత్యం ప్రజలలో వుండి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై నాయకులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, బూత్ లెవల్ కన్వీనర్లు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశీయ గోజాతుల అభివృద్ధి






**వింజమూరు, జూలై 23, ప్రభాతవార్త** గ్రామీణ రైతుల జీవనోపాధి మెరుగుపరుచడం, దేశీయ గోజాతుల అభివృద్ధి సంరక్షణ లక్ష్యంగా రాష్ట్రీయ గోకుల మిషన్ లక్ష్యం అని కావలి పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరు మండలం పంచాయతీ పరిధిలోని లెక్కల వారిపాలెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు అవలంభిస్తున్న పద్ధతులను ఆరోగ్యకరమైన పశువులుగా తీర్చిదిద్దే అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. దేశీయ గోజాతుల అభివృద్ధి కొరకు సంరక్షణ , అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. పాల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల దేశీయ గోజాతులను మెరుగుపరచడం ద్వారా పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు కృత్రిమ గర్భధారణ న్యాయమైన దేశీయ జాతుల వీర్యాన్ని ఉపయోగించి కృత్రిమ గర్భధారణ అమలు చేయడం ద్వారా పశువుల సంతానోత్పత్తి పెరగడం పశువులకు సరైన పోషణ, నిర్వహణ అందించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని, ఉత్పాదకతను పెంపొందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ రైతుల పాల ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల పురోగతి సాధించడం అన్నారు. గ్రామీణ పేదల అభ్యున్నతికి ఈ పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. లేగ దూడల పెంపకం పాడి పెంపకంలో మేలైన యాజమాన్య పద్ధతులు పశుగ్రాసం పెంపకం సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయించడంపై అవగాహన కలిగించారు. అందాల పోటీలు నిర్వహించి దూడల యజమానులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ జీవ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాసరావు, ఆత్మకూరు పశు సహాయ సంచాలకులు డాక్టర్ సి.వెంకటేశ్వరరెడ్డి, వింజమూరు పశువైద్య సంచాలకులు కే.రఘునాథ్ రెడ్డి స్టాక్ అసిస్టెంట్ వై.కృష్ణయ్య, పశు సంవర్ధక సహాయకులు శేఖర్, రాజశేఖర్, దేవకుమార్, వంశీ మస్తాన్ భాష, పశుపోషకులు తదితరులు ఉన్నారు.

## చింతలపాలెంలో ప్రత్యేక ఆధార్ క్యాంపు



**వింజమూరు, జూలై 23, ప్రభాతవార్త** వింజమూరు మండలం ఆరవీటి కోస్వపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలో బుధవారం ఎస్సీ సామాజిక వర్గాలకు సంబంధించిన ప్రత్యేక ఆధార్ క్యాంపు స్థానిక పాఠశాల నందు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎం.విజయమ్మ పంచాయతీ పరిధిలోని సున్నా నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు గల ఎస్సీ వర్గాలకు చెందిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రం ఆధారంగా కొత్త ఆధార్ నమోదు చేశారు. ఆరు సంవత్సరాలు పైబడిన వారికి తహశీల్దారిచే జారీ చేయబడిన నివాస ధృవీకరణ పత్రం ద్వారా ఆధార్ నమోదు చేస్తున్నారు. గతంలో ఆధార్ పొంది ఉండి ప్రస్తుతం పోగొట్టుకుని ఉన్న వారికి కూడా తిరిగి ఆధార్ కార్డులు పొందేందుకు ప్రత్యేక ఆధార్ కార్డు క్యాంపు నందు వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త డి.పద్మావతి, మహిళా పోలీసు మౌనిక, ఆధార్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డ్రోన్‌పై రైతులు అవగాహన పెంచుకోవాలి



**కోవూరు జూలై23 ప్రభాతవార్త :** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం రైతు ఉత్పత్తి సంఘాల బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ప్రథమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం సుబ్బరాజు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వం డ్రోన్‌లను సబ్సిడీతో రైతు గ్రూపులకు అందజేస్తుందని, ఇటువంటి మంచి అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10 లక్షలు విలువ చేసే డ్రోన్‌ను కేవలం 2 లక్షలు చెల్లిస్తే మిగతా 8 లక్షల సబ్సిడీతో ప్రభుత్వం అందజేస్తున్నదని. ఆదివిధంగా మహిళా రైతు ఉత్పత్తి గ్రూపులు కిచెన్ గార్డెన్, మునగ సాగు, పేపర్ ప్లేట్ వంటి నూతన అంశాలపై మరింత అవగాహన చేసుకుని వాటి సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతు ఉత్పత్తి సంఘాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీఐఫ్ రుణాల రీవాల్యుయేషన్ ఫండ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో సీసీ రాజశేఖర్, రామ, మురళి, తదితరులు ఉన్నారు.

## వృక్ష సంపదను పెంచుకోవాలి



**కావలిరూరల్, జూలై 23, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి వ్యక్తుకు వృక్ష సంపదను పెంచుకొని స్వచ్ఛమైన గాలిని పీల్చుకొని ఆరోగ్యకరంగా జీవించాలని కావలి సబ్‌కోర్ట్ ఆడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌రామకృష్ణ తెలిపారు.కావలి సబ్‌కోర్ట్ ఆవరణలోని ఎపిపి రామకృష్ణ కార్యాలయం ఎదురుగా బుధవారం మొక్కలు నాటే మహోత్సవం.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లనుపెంచిపర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె ముద్దులు మాట్లాడారు.వాయు కాలుష్యం,ధ్వని కాలుష్యం,జల కాలుష్యం నుండి రక్షణకొరకు ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు విరివిగా చెట్లను నాటి ప్రాణవాయువు తీసుకొని ఆరోగ్యంగా వుండాలని కోరారు.లోక్‌అదాలత్ సభ్యుడు ఎం మాలకొండారెడ్డి మాట్లాడారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలనివచ్చిన ప్రతి ఒక్కరు చెట్లను పెంచి ప్రజలను పర్యావరణంపై అవగాహన పెంచుకొని వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో విశ్రాంత కోర్ట్ ఉద్యోగి టిఎస్‌ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకుంటున్న విపిఆర్ ఫౌండేషన్



**కోవూరు, జూలై 23, ప్రభాతవార్త :** విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణి చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు మాగుంట లే ఔట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు, కొడవలూరు, కోవూరు మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఆమె ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా వుండాలన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంకల్పమన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో దశల వారీగా 200 ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటి వరకు955ట్రై సైకిళ్ళు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. నడవలేక నిరాశ నిస్పృహలో వున్న దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆమె వెల్లడించారు.

## క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం అన్యాయమైన చర్య



**నెల్లూరు రూరల్, జూలై 23, ప్రభాతవార్త** రిటైలర్లు.. కొనుగోలుదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం అన్యాయమైన చర్య అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో ప్రస్తావించిన అంశాలపై కేంద్ర మంత్రి స్పష్టత ఇచ్చారు. రిటైలర్లు క్యారీ బ్యాగులకు డబ్బు చెల్లించమని అడగడాన్ని ప్రభుత్వం సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. డబ్బు వసూలు చేయడం అన్యాయమని జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ తీర్పు ఇచ్చింది వాస్తవమేనా ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. వినియోగదారుల రక్షణ, సాధికారత కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ 27.11.2024న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం వినియోగదారుల నుంచి క్యారీ బ్యాగులకు డబ్బు వసూలు చేయడం వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం అన్యాయమైన వాణిజ్య పద్ధతికి సమానమని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ, సాంకేతికతలు, ఇకామర్స్ మార్కెట్లు మొదలైన ఈ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం, 1986 స్థానంలో కొత్తగా వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలులోకి తెచ్చామన్నారు. కొత్త వినియోగదారుల రక్షణ చట్టం 2019 ద్వారా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేశామని, వినియోగదారుల కమిషన్లలో న్యాయ నిర్ణయ ప్రక్రియను సరళీకరించడం, వినియోగదారుల కమిషన్ల ఆర్థిక అధికార పరిధిని పెంచడం, ఫిర్యాదును ఆన్‌లైన్‌లో దాఖలు చేయడం, విచారణ కోసం వీడియో కాన్ఫరెన్సింగ్, దాఖలు చేసిన 21 రోజుల్లోనే ఫిర్యాదులను అంగీకరించే వెసులుబాటు తీసుకొచ్చామని వివరించారు. కల్తీ ఉత్పత్తులు/నకిలీ వస్తువుల తయారీ/అమ్మకానికి శిక్షా నిబంధనలు, ఇకామర్స్ అమ్మకాలలో అన్యాయమైన వాణిజ్య పద్ధతులను నివారించడానికి నిబంధనలు రూపొందించబడ్డాయని చెప్పారు. వినియోగదారుల రక్షణ చట్టం, 2019 నిబంధనల ప్రకారం, సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ 24.07.2020న ఉనికిలోకి వచ్చిందని, అన్యాయమైన వాణిజ్య పద్ధతుల వల్ల వినియోగదారులకు కలిగే నష్టాన్ని నివారించడానికి, వాపసులు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా తప్పుదారి పట్టించే ప్రకటనలను నిరోధించడం, నియంత్రించడం దీని ప్రధాన ఉద్దేశమన్నారు.

## అన్నదాత సుఖీభవ అర్హత కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**నెల్లూరు అగ్రికల్చర్, జూలై 23, ప్రభాతవార్త** ప్రభుత్వం రైతుకు దన్నుగా నిలిచి వ్యవసాయ రంగానికి ఊతం ఇచ్చేందుకు రైతులకు వ్యవసాయ ఖర్చుల కింద ఇచ్చే మొదటి విడత అన్నదాత - సుఖీభవ నిధులు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి 1,98,514 కుటుంబాలు జిల్లాలో అర్హత సాధించాయని చెప్పారు. ఈకేవైసీ పూర్తయి 2520 మంది రైతు కుటుంబాలు (ఎన్పీసీఐ) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లింకుకు నోచుకోలేదని వివరించారు. అసలు జిల్లాలో బ్యాంక్ అకౌంట్‌కు మ్యాప్ కానివి 4389 మందివి ఉన్నాయని తెలిపారు. వీటిపై రైతులు అవగాహన పెంచుకొని తమ ఖాతా వివరాలను సరి చూసుకోవాలని కోరారు. రైతులు తమ ఈకేవైసీ పూర్తయిందా లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకోవడానికి రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. మన మిత్ర వాట్సప్ నెంబరు 955230009 లోనూ చెక్ చేసుకోవచ్చన్నారు. అనర్హులుగా ఉన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వీరంతా అర్హత పొందే వరకు రైతు సేవా కేంద్రాలు వారి నమోదు కొరకు పని చేస్తాయని తెలిపారు. చనిపోయిన వారి వారసులు ల్యాండ్ మ్యుటేషన్ చేయించుకున్న తర్వాత అర్హత పొందుతారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## డ్రైన్ కాలువలపై శాశ్వత నిర్మాణాలను చేపట్టొద్దు



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 23 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8 వ డివిజన్ ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాల పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న డ్రైన్ కాలువలో నిరంతరం పూడిక తీత పనులను, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను చేపట్టి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి డ్రైన్ కాలువలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. కాలువలలో పూడికతీతకు అడ్డంకిగా నిర్మించి ఉన్న చిన్నపాటి దుకాణాలు,మెట్లు, ర్యాంపులు, ఇతర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. డ్రైను కాలువలపై ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టవద్దని స్థానిక ప్రజలకు కమిషనర్ సూచించారు. డ్రైన్ కాలువలపై నిర్మించి ఉన్న అక్రమ నిర్మాణాలను యజమానులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన శాశ్వత నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నేతృత్వంలో సిబ్బంది తొలగించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఆఫీసరు సతీష్ కుమార్ శానిటేషన్ విభాగం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే చంద్రబాబు నాయుడు లక్ష్యం



**బుచ్చి జులై 23 ప్రభాతవార్త** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పి4 రూపాకల్పన, పి4 అంటే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ సంపన్నులను సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ధనిక పేద వర్గాల మధ్య అంతరాలు తగ్గించే కార్యక్రమంలో ఆర్థిక స్థితి మంతులు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలోని ఇస్కపాళెం -1 సచివాలయంలో జరిగిన పి4 గ్రామ సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సంపన్న వర్గాలు పేదలకు ఆర్థిక చేయూత నిచ్చి అసమానతలు లేని సమాజం కోసం కృషి చేయాలని కోరారు. పేదరికి నిర్మూలనే లక్ష్యంగా చంద్రబాబునాయుడు పి4 విధానాన్నికి శ్రీకారం చుట్టారని ఆమె తెలిపారు. పి4 అంటే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ అని సంపన్నులను సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం పి 4 ఉద్దేశమని అన్నారు. అవసరమైతే దారిద్ర్యరేఖకు దిగువన వున్న కొన్ని కుటుంబాలను గుర్తించి వారికి ఉపాధీ కల్పించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మహిధర్‌రెడ్డి, శ్రీహరి, మెప్మా, సిఇఒ నర్మదలతో పాటు సచివాలయ సిబ్బంది మధులత, జగదీష్, రాజశేఖర్, తదతరులు పాల్గొన్నారు.

## పదవతరగతి,ఇంటర్‌మీడియట్లలో ప్రవేశాలపై టీచర్లకు అవగాహన



**జలదంకి, జులై 23, ప్రభాతవార్త :** ఓపెన్ స్కూల్‌లలో ప్రవేశాలపై బుధవారం ప్రధానోపాధ్యాయులు,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.స్థానిక విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిడిఒ బ్రహ్మయ్య,ఎంఇఒ నాగేశ్వరరావులు హాజరై పలు సూచనలు సలహాలు ఇచ్చారు.డ్రాపౌట్స్ ని ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లోభాగంగ ప్రవేశాలపై చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.బడి బయటవున్న 14 సంవత్సరాలు దాటిన విద్యార్థులందరు ఓపెన్ స్కూల్‌లో చేరేందుకు అర్హులని తెలిపారు.వానిపి ఎలా గుర్తించాలి ఎలా చేర్పించాలి వంటి వివరాలను కూలంకుషంగ తెలిపారు.కావున ఉపాధ్యాయులు దీనిని ఒక భాద్యతగ తీసుకొని లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.అలాలగే డ్రాపౌట్స్ పిల్లలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## అన్ని హంగులతో కూడినపార్కు షటిల్ కోర్టును ప్రారంభించిన మంత్రి నారాయణ




**నెల్లూరు, జులై 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పార్కుల పండుగ కొనసాగుతుంది. నగరంలోని తొమ్మిదో డివిజన్ ఎఫ్‌సీఐ కాలనీలో 60 లక్షల రూపాయలతో ఆధునీకరించి లీన పార్కు, అదే విధంగా 13 డివిజన్లో 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా డివిజన్‌కు విచ్చేసినటువంటి మంత్రి నారాయణకు స్థానిక మహిళలు మంగళహారతులతో పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అభివృద్ధి ప్రదాతకు జై అంటూ నినాదాలు చేపట్టారు. అన్ని హంగులతో పార్కులో ఆహ్లాదభరిత వాతావరణం కల్పించిన మంత్రికి స్థానిక చిన్నారులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి పిల్లలతో ఆటలాడించి షటిల్ సరదాగా ఆడి ఉత్సాహాన్ని నింపి చాక్లెట్లను పంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ షటిల్ కోర్టును, పార్కును ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సిటీలో 56 స్థలాలను గుర్తించి పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పిల్లల కోలాహలం చూస్తే ఆనందంగా ఉందన్నారు. పని చేసే ప్రభుత్వం ఎలా ఉంటుందో చూస్తున్నారని, విజయదశమి నుంచి సిటీలో రోడ్లను స్వీపింగ్ మిషన్‌లతో శుభ్రం చేస్తారని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఆరు జిల్లాల్లో సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, ఏపీని చెత్త రహిత రాష్ట్రంగా మారుస్తామన్నారు. డ్రైన్ల పనులు కూడా పూర్తి చేస్తామని, నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.165 కోట్లు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి కాలువల పనులు కూడా ప్రారంభిస్తామని దోమల రహితంగా నెల్లూరు నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణ బాధ్యత చూస్తూనే నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి నారాయణ సార్ కృషి ఎనలేనిదన్నారు. ప్రజల కోసం ప్రతి ఆరు కిలోమీటర్లకి ఒక పార్కు ఏర్పాటు చేస్తున్నారని, నా నలభై ఏళ్ళ రాజకీయ చిత్రలో నారాయణ సార్ లాంటి నాయకుడిని చూడలేదన్నారు. కల్మషం గర్వం లేని గొప్ప నాయకులు సిటీలో ఉండటం మన అదృష్టం అని అన్నారు. నుడాలో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఊటుకూరు చంద్ర, ప్రెసిడెంట్ కాయల తిరుపతి, టీడీపీ ముఖ్య నేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డిని పరామర్శించి సంఘీభావం తెలిపిన మైపాడు గ్రామ ప్రజలు



**కోవూరు, జూలై 23, ప్రభాతవార్త :** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి పై వేమిరెడ్డి దంపతుల ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన దాడిలో నల్లపరెడ్డి ఇల్లు మొత్తం ధ్వంసం అవడంతో ఇందుకూరుపేట మండలం లోని మైపాడు సర్పంచ్ సంగం వెంకయ్య మరియు వైసీపీ నాయకులు నరేష్ విజయ్ శివ వెంకటేష్, ప్రతాప్ ప్రేమ్ కుమార్ మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ని పరామర్శించి వారి సంఘీభావాలు తెలియజేశారు..

## రెండోవరోజు యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



**చేజర్ల జులై 23 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని యుటిఎఫ్ నాయకులు రెండోవ రోజు సభత్వ నమోదు కార్యక్రమం బుధవారం ముమ్మరంగా చేపట్టారు. మండలంలోని పలు గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయుల్ని కలిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. యూటిఎఫ్ నాయకులు సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించేందుకు ముందుంటారని అలాగే పాఠశాల అభివృద్ధిలో బోదన లో ముందుంటారని తెలిపారు. చేజర్ల మండలంలో 90 శాతం పైగా ఉపాధ్యాయులు యుటిఎఫ్ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. వీరందరికి యుటిఎఫ్ మండల శాఖ ధన్యవాదాలు తెలియజేశారు. యుటిఎఫ్ నాయకులు,నాగినేని రమణయ్య,ఆర్ వెంకటకృష్ణారెడ్డి, మాదాల రవిబాబు, ఎ.వెంకటేశ్వర్లు,సుబ్రమణ్యం తదితర యుటిఎఫ్‌నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూలై 23, ప్రభాతవార్త** నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, సిరి గార్డెన్స్ నందు 66 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 2వ డివిజన్ అభివృధికి 2.90 కోట్ల రూపాయల నిధులు కేటాయించాం అని అన్నారు. 2వ డివిజన్ లో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రాంతం. 2వ డివిజన్‌ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి.ఎం. కొణిదెల పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎక్కడికక్కడ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జీ మనుబోలు రామ్మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రామ్మోహన్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మేకల అనిల్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు మనుబోలు శ్రీధర్ రెడ్డి, పోలురు సుబ్బన్న, పవన్ రెడ్డి, బండి కుమార్, మురళి రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మేకల హరి, కడిమి సుధాకర్, శివయ్య, నారాయణ, సేతు రామ్, సురేంద్ర, శంకరయ్య, అజయ్ రెడ్డి, పిచ్చి రెడ్డి, చైతన్య, జగన్, ఖాదర్ భాషా, వెంకటేష్, నాగరాజు అనిల్, పిచ్చి రెడ్డి, హుస్సేన్, ఖాలేషా, అజీజ్ ఉల్లా, సత్యరాజు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరకాయిపూడిలో ఒకటైన గ్రామస్తులు



**తోటపల్లిగూడూరు, జులై 23, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని వరకాయిపూడి గ్రామంలో నాయకులు, ప్రజలంతా ఒకటయ్యారని ఇది చాలా సంతోషించాల్సిన విషయమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. తోటపల్లిగూడూరు మండలంలోని వరకాయిపూడి గ్రామంలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆయన కుమారుడు సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆయన సతీమణి శృతి రెడ్డితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో కనీసం నాణ్యమైన సిమెంట్ రోడ్లు కూడా వేయలేదని ఆయన విమర్శించారు. పేద గిరిజనులకు కట్టించే పక్కా గృహాలు కూడా నాణ్యత లేకుండా కట్టి ఆ ఇళ్లల్లో కూడా కమీషన్లు తీసుకున్న చరిత్ర గత పాలకుదని ఆయన విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాలనాపరంగా ఏ ఒక్కరు కూడా మేలు చేయకుండా తాను ఖరీదైన భవనాలు నిర్మించుకుని పేదల కడుపులు కొట్టాడని కాకానిపై విరుచుకుపడ్డారు. అలాగే కాకాణి గోవర్ధన్‌రెడ్డి చాలా కాలంగా జైల్లో ఉన్నాడని అయినా ఒక్క వెంట్రుక కూడా తెల్లబడకుండా ఎలా ఉన్నాడు అని దీనిపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సెటైర్లు వేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో వీళ్ళు చేసిన అన్యాయాలు అక్రమాలకు వైసీపీ నాయకులు ఈ రోజు మూల్యం చెల్లించుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి నిర్వహించారు. కోడూరు చినబాబురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబు, నీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య,టిడిపి నాయకులు చింత సుమన్, దయాకర్, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్వతవర్ధనీ అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పణ



**రాపూరు, జూలై23ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ పర్వతవర్ధనీ అమ్మవారికి సమరసత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆషాడం సారెను సమర్పించారు. ఇందులో బాగంగా బుదవారం ఉదయం రాపూరు కోత్తపేటలోని వినాయకుని గుడి వద్ద నుండి పెద్ద ఎత్తున మహిళలు, చీరలు,జాకెట్‌లు, పసుపు,కుంకుమ, గాజులు, పూజా ద్రవ్యాలతో భాజా భజంత్రీలతో ఊరేగంపుగా వెల్లి అమ్మవారికి ఆలయంలో ఈ సారెను సమర్పించారు. అనంతరం అక్కడ అర్చక స్వాములు మహిళలు తెచ్చిన సారెతో అమ్మవారికి పూజలు నిర్వహించి ఆషాడం సారె తెచ్చిన మహిళలకు జాకెట్, పసుపు,కుంకుమ,గాజులను అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా సంస్థ ప్రతినిధులు రాఘవ రెడ్డి, కుసుమమ్మ, గణపతి, పెద్ద ఎత్తున సమరసత సేవా సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిని అభినందించిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి



**నెల్లూరురూరల్, జూలై 23, ప్రభాతవార్త** ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్‌గా నియమితులైన సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్ అభినందనలు తెలియజేసారు. నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సందర్భంగా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్ ఆధ్వర్యంలో 46 డివిజన్ నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలియజేశారు. చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## హౌసింగ్ లేఔట్ ను పరిశీలించిన ఎంపీడీవో



**విడవలూరు, జూలై 23, ప్రభాతవార్త:** మండలంలోని అన్నా రెడ్డిపాలెం గ్రామంలో హౌసింగ్ లేఔట్‌ను స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్ ఇల్లు నిర్మాణంలో నాణ్యత ఉండాలని సమయత అది. కారులకు ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రిందపనులు చేస్తున్న కూలీలను పని సమయపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. కనీస వేతనం వచ్చే విధంగా పనులు చేయాలనితెలిపారు. హౌసింగ్ వర్క్ స్పెక్టర్ రవి, ఎఫ్ ఎ జగదీష్ లబ్ధిదారుడు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**ఆత్మకూరు, జూలై23,ప్రభాతవార్త** : భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 3,4 తేదీల్లో నెల్లూరు నగరంలో జరిగే సిపిఐ 26వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య పిలుపునిచ్చారు. ఆత్మకూరు 4వ నియోజకవర్గ మహాసభ సందర్భంగా బుధవారం ఆత్మకూరు స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి రవితేజ కళ్యాణమండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాసభలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పేదల పక్షాన నిలబడి పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ఆగస్టు 3,4,5 తేదీల్లో జిల్లా మహాసభలను నెల్లూరు నగరంలో అదే విధంగా ఆగస్టు 22,23,24 రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్నా మన్నారు. ఈమహాసభల్లో రానున్న రోజుల్లో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల మీద భవిష్యత్తు కార్యాచరణ రూపొలందించి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నా మన్నారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల కొంతమంది గిరిజనులను అన్యాయంగా వారి పేర్లను వాడుకొని వారిని కార్పొరేట్ ఉద్యోగులుగా దొంగ పత్రాలు సృష్టించి వారి పైన లక్షల రూపాయలు బ్యాంకు లోన్లుగా తీసుకొని వారికి కనీసం 3,4వ తరగతి కానీ చదువు లేని వారిని కార్పొరేట్ ఉద్యోగులుగా సృష్టించి వారిపై లోన్లు తీసుకొని ఈరోజు ఆలోన్‌లపై బ్యాంకులు వారిపై ఒత్తిడి చేయడాన్ని తీరవంగా ఖండిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా రెవెన్యూ యంత్రాంగం తక్షణం చొరవ చూపి తగిన విచారణ జరిపి బాధితులను బ్యాంకు నుండి రక్షించాలని వారు కోరారు. దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. మరెక్కడా ఇటువంటి సంఘటనలు మరెక్కడా జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావాలన్నారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గ సమితిని 17మందితో ఎన్నుకున్నారు. నియోజకవర్గ క్యాదర్శిగా యామాల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి సభ్యులుగా జంగం నాగరాజు, బి.హజతర్తయ్య, రమణమ్మ, ఉమా , పెంచలయ్య, సుబ్బరాయుడు, నర్సింహులు, మాలకొండయ్య, రమణయ్య, కొండమ్మ, సురేష్ కొంతమందిని సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, గిరిజనుల రాష్ట్ర సంక్షేమ సంఘం 0నాయకులు బి.ఎల్.శేఖర్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం



**మర్రిపాడు, జూలై23,ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చేందుకు వందల సంఖ్య లో హామీలు ఇచ్చి ప్రస్తుతం ఆహామీలను అమలు చేయకఉండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందరం కలిసి కట్టుగా రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేక పాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో మర్రిపాడులోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో బుధవారం చంద్రబాబు మాని ఫెస్టో రీకాలింగ్ మానిఫెస్టో క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు జగన్మోహన్‌రెడ్డి కంటే అధికంగా సంక్షేమ పథకాలను అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం హామీల అమలు చేయమని ప్రశ్నించిన నాయకులపై అక్రమంగా కేసులను పెడుతూ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన వాలంటీర్లకు 10వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఆశపెట్టిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక వారిని ఉద్యోగాల నుంచి తొలగించారని వారి ఉసురు తప్పక ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అంటూ హామీలిచ్చి ప్రస్తుతం జిల్లా వరకే అంటున్నారని అదేవిధంగా ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటూ సాక్షాత్తు మంత్రి అచ్చెన్ననాయుడు రాష్ట్రాన్ని అమ్మాలి అన్నట్లు మాట్లాడుతున్నారని ఇవన్ని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి ,జనసేన, టిడిపి కూటమిగా ఏర్పడి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మీద ఎన్నికలకు వచ్చారని వీరందరిని జగన్మోహన్‌రెడ్డి ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గతంలో వారు మానిఫెస్టో ప్రకటన సమయంలో కూడా బిజెపి నాయకులు దానిని ముట్టుకోలేదని, ఇవి అబద్ధపు హామీలన్న విషయం వారికి అప్పుడే తెలుసునన్నారు. గతంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు కావడం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి వివరించేందుకు ఈ రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో కార్యక్రమాన్ని ఏరఅృటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి హామీలన్నింటిని నెరవేర్చేలా ప్రజలతో కలిసి వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాటం చేద్దామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రఎడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఈనెల 28న నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం జరగనుందని ప్రతి ఒక్కరూ ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి బొర్రా సుబిరెడ్డి, జిల్లా యాక్టివిస్ట్ సెక్రటరీ చిట్టెం శ్రీనివాసులు , నాయకులు కొండారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, నారాయణస్వామి, ఓబులురెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణు, రామకృష్ణ, సత్యం, ఖాన్‌సా, అశోక్‌రెడ్డి, కొండారెడ్డి, నాగరాజు, పద్మారెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రసాద్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు పంచాయతీ కార్యదర్శి పై విచారణ



**బిట్రగుంట జూలై 23 ప్రభాతవార్త:** బోగోలు పంచాయతీ కార్యదర్శి జహీర్ పై కావలి డి ఎల్ పి ఓ వెంకటరమణ బుధవారం విచారణ నిర్వహించారు. ఇటీవల పం చాయతీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ మద్దిబోయిన వీర రఘు,ప్రస్తుత పాలక మండలి సభ్యులు పంచా యతీ కార్యదర్శి ఇంటి పన్ను వసూలు లోను, పారిశుధ్య నిర్వహణ తదితర విషయాలలో అవినీతికి పాల్పడ్డారని జిల్లాప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఈ వ్యవహారంపై పూర్తి విచారణ జరపాలని డిపిఓను ఆదేశించగా డిపిఓ కావలి డీఎల్పిఓ వెంకటరమణను విచారణ అధికారిగా నియమించి విచారణ చేపట్టారు విచారణలో మాజీ ఉప సర్పంచ్ మద్దిబోయిన వీర రఘు పాలకమండలి సభ్యులు తమ వద్ద ఉన్న ఆరోపణలపై ఆధారాలతో సహా విచారణ అధికారి అందించారు దీంతో అధికారి మొత్తం వివరాలను సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ మద్దిబోయిన వీర రఘు మాట్లాడుతూ విచారణ అధికారి పై తమకు నమ్మకం ఉందని న్యాయం జరగని పక్షంలో లోకాయుక్త కోర్టులను ఆశ్రయిస్తామని చెప్పారు.

## నేడు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ



**వరికుంటపాడు, జూలై23, ప్రభాతవార్త:** వరికుంటపాడు పంచాయితీలోని వరికుంటపాడు,భాస్కరాపురం గ్రామ పరిదిలో సర్వేనంబర్ 233, 1వద్ద 16.720 హెక్టార్‌ల లీజు స్థలంలో మైకా క్వాడ్జ్,మైనింగ్ ప్రతిపాదనలకు సంబందించి గురువారం ఉదయం 11గంటలకు ప్రతిపాదిత స్థలంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమని శ్రీపూజ ఆద్వర్యంలో జరుగుతుందని తహసిల్‌దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తెలిపారు. కావున ఆయా గ్రామాల ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో స్వయంగ పాల్గొని తమ అభిప్రాయాలు సలహాలు,సూచనలు అలాగే అభ్యంతరాలున్న తెలుపవచ్చని ఆయన తెలియజేశారు.

## తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**నెల్లూరు, జూలై 23, ప్రభాతవార్త –వైద్యం** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లు నిర్వహించే యాజమాన్యం ప్రతి ఒక్కరు తమ ఆసుపత్రులు/క్లినిక్స్/ సెంటర్లు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం, 2002 రూల్, 2007 కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారు ఎవరిదైతే గడువు 5 సంవత్సరాలు పూర్తవబోతుందో వారు ఒక నెల ముందుగానే రెన్యువల్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత ఆదేశించారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన వారు, రెన్యువల్ చేసుకోవాల్సిన వారు రిజిస్ట్రేషన్‌లో అలసత్వం వహిస్తే ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం 2002 రూరల్, 2007 కింద కఠిన చర్యలు తీసుకుంటామని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత హెచ్చరించారు. జిల్లాలోని ప్రాథమిక/ పట్టణ ఆరోగ్య కేంద్రాలు పరిధిలో నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లను సందర్శించి రిజిస్ట్రేషన్/ రెన్యువల్ చేసుకొన్నది లేనిది వివరాలను సంబంధిత క్షేత్ర స్థాయి వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా సేకరించి, సదరు జాబితాను వారం లోపు జిల్లి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సదరు వైద్యాధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లను ఆకస్మిక తనిఖీలు చేయుటకు 7 మంది జిల్లా/ డివిజన్ / ప్రోగ్రాం అధికారులను నియమించడమైంది. వీరికి వారికి కేటాయించిన ఏరియాలలోని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లను విస్తృతంగా ఆకస్మిక తనిఖీ చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమైంది. తదుపరి వీరికి క్షేత్ర స్థాయి వైద్య ఆరోగ్య సిబ్బందిచే చేపట్టుచున్న ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్/ రెన్యువల్‌ల వివరాలు సేకరించే సర్వేను పర్యవేక్షించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడమైంది. ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్/ రెన్యువల్‌ల సర్వే వివరాలు వచ్చిన వెంటనే చట్టం ఉల్లంఘించి ప్రైవేటు ఆసుపత్రులు/ క్లినిక్స్/ సెంటర్లు నిర్వహిస్తున్న యాజమాన్యం పై ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, 2002 రూల్, 2007 క్రింద తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత తెలియజేశారు.

## బోగోలులో సుపరిపాలనలో తొలి అడుగు



**బిట్రగుంట జూలై 23 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోగోలు మేజర్ పంచాయతీ లోని బేత నియపేట 194వ బూత్‌లో బుధవారం సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ గోచిపాతల సంజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ఆయన సందర్భంగా ప్రజలకు అందిన పథకాలు, వ్యక్తిగత,గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన మహోన్నత కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, ప్రజల యొక్క సమస్యలు అడిగి అధిష్టానానికి తెలియపరిచేలా యాప్‌లో నమోదు చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో, బూత్ కన్వీనర్ మర్లపాటి బాబు, కోకన్వీనర్ ఎండ్లూరి అనిల్,నాయకులు గోసాల శ్యాం సుందర్, ఎండ్లూరి ఫీలోమాన్ రాజ్, అద్దంకి జయనందం, గుంటగాని రాజకుమార్, వినోద్, వంశీ ,చంటి ,దీపక్,చిట్టి,నితిన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ విఎస్ అచ్చితానందన్ మృతికి నివాళి




**కావలి, రూరల్, జులై23, ప్రభాతవార్త:** కేరళ మాజీ ముఖ్యమంత్రి పోరాటయోధుడైన కామ్రేడ్ విఎస్ అచ్చితానందన్ ఇటీవల తిరువనంతపురంలో కన్నుమూ శారు. వారి మృతికి వ్యవసాయకార్మికసంఘం ఆద్వ ర్యంలో కావలి శివరామసుబ్బయ్య భవన్‌లో బుధవారం ఆయన చిత్రపటానికి వ్యవసాయకార్మికసంఘ కావలి మం డల అధ్యక్షుడు పి సీతారామయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగ వ్యవసాయకార్మికసంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు తాళ్ళూరు మాల్యాద్రి మాట్లాడారు.కామ్రేడ్ అచ్చితానందన్ వ్యవసాయ కార్మికలు హక్కులకోసం వారి జీవన పరిస్థితి మెరుగుదలకోసం అలుపెరగని పోరాటాలు చేశారన్నారు.సమరశీల ఉద్యమాలలోను 85 సంవత్సరాలపాటు ఆయన అలుపెరగని పోరాటాలు చేశారన్నారు.8 సంవత్సరాలు అజ్ఞాతజీవితం అనుభవించి పోలీసుల తీవ్ర నిర్బందాన్ని ఎదుర్కొని కేరళరాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారన్నారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యుడు కె జాన్,మండల వ్యవసాయకార్మికసంఘం కార్యదర్శి ఎం రాధాకృష్ణ,మధు,సురేష్,కుమార్‌లు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలోని సమస్యలు తీర్చాలి



**నెల్లూరు కలెక్టరేట్, జులై 23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిషత్‌కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారంమంత్రులు,ఎంఎల్ఎలు,అధికారులతోకలసి ఏర్పాటుచేసన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటి (డిఆర్‌సి) సమా వేశంలో కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని కావలి నియోజకవర్గంలో పలు సమ స్యలను తీర్చాలనికోరారు. ఆయన మాట్లాడా రు.నెల్లూరు పట్టనంలో ప్రధానంగ నగరం అభి వృద్ధి చెందిన కారణంగ వేల ఎకరాలు నాన్ అగ్రికల్చర్ క్రిందకు వచ్చిందని కావున కావలి నియోజకవర్గ ప్రాంతంలో వేల ఎకరాలకు నీటిని పెంచేవిదంగ చర్యలుతీసుకోవాలని తెలి పారు.గృహనిర్మాణంలో గిరిజనులు పడుతున్న సమస్యలగూర్చి మంత్రులు,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.

## చెన్ను అశోక్ రెడ్డిచే సుపరిపాలనలో తోలి అడుగు



**గోనువల్లి(రాపూరు), జూలై23ప్రభాతవార్త** రాపూరు మాజీ యంపీపీ స్వర్గియ చెన్ను బాలకృష్ణారెడ్డి తనయుడు రాపూరు మండల యువనేత చెన్ను అశోక్ రెడ్డి చేబుదవారం సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం మండలంలోని గోనుపల్లి గ్రామంలో నిర్వహిం చారు. వెంకటగిరి ఎమ్మేల్యే ఆదేశాల మేరకు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి గ్రామ నాయకులతో కలసి గోనుపల్లిలో ప్రతి నివాసానికి వెల్లి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ ఏయంసీ ఛైర్మన్ కండే రమణ య్య, పెద్దబ్బయ్య, నరసింహులు, మందాటి చంద్రమో హన్, పలువరు టిడిపి నాయకలు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## సబ్ స్టేషన్ వద్ద గిరిజనుల ఆందోళన

**రాపూరు, జూలై23ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బుదవారం రాపూరు పంచాయితీ పరిధిలోని అంజనేయపురం కాల నీ గిరిజనులు ఆందోళన నిర్వహించారు. గత రెండు వారాలుగా తమ కాలనీలో విద్యుత్ ట్రాన్సాపార్మర్ కాలి పోయి తాగునీటికి తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, అయినా అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమత్తులు నిర్వహించకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. ట్రాన్స్‌పార్మర్ పనిచేయక పోవడంతో పాటు చేతిపంపులు కూడా పని చేయక పోవడంతో తాము తాగేందుకు నీరు లేక చెరువు గుంతలలో వున్న కలుషిత నీటితో గోంతు నింపుకున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కాని, ప్రజా ప్రతినిధులు కాని వెంటనే స్పందించి ట్రాన్సపార్మర్ మరమత్తులు చెయించి తమ దాహం తీర్చలని వారు కోరుతున్నారు.

## చెత్త తరలింపులో కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి



కోవూరు జూలై23 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో చెత్త తరలింపులో సంబందిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా చెత్తా చెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా మీఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి చెత్త పొడి చెత్త రూపంలో అందజేయాలన్నారు. వీటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే బలవర్థకమైన ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేసిన మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, జూలై 23, ప్రభాతవార్త** మండలంలోని మల్లూరు పంచాయతీలోని రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను మండల పార్టీ టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ బుధవారం పంపిణీ చేశారు. మాట్లాడుతూ రైతుల అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు సబ్సీడిలో విత్తనాలు, పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు పంట భీమా, అన్నదాన సుఖీభవ క్రింద ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లూరు టిడిపి నాయకులు నీలం రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదు



**కోవూరు జూలై23 ప్రభాతవార్త** : కోవూ రులోని టీఎన్‌సీ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం ఉన్న తాధికా రుల ఆదేశాలతో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి సూచనల మేరకు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాదకద్రవ్యాల నివారణ, తదితర అంశాలపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత ఎక్కువగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ భావి జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారన్నారు. ఒక్కసారి ఈ చెడు అలవాట్లకు అలవాటు పడితే వారి జీవితమే అంధకారం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తరచుగా కళాశాలకు వచ్చి తమ బిడ్డల పరిస్థితిపై ప్రత్యేకంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులతో, ప్రిన్సిపాల్‌తో ఉపాధ్యాయులతో మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా యువత చెడు అలవాట్లు పడితే వెంటనే ఆ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులు కూడా చెడు వ్యవసనాలకు అలవాటు పడకుండా బుద్ధిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రతి రైతుకు ఈ-పంట నమోదు తప్పనిసరి



**కోవూరు జూలై23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి.రజనితెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలంలోని గుమ్మలదిబ్బ, పాటూరు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఇప్పటివరకు అన్నదాత సుఖీభవ పథకం కింద నమోదు కాని రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసిన రైతులు తాము సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పించుకుంటే ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా పంట నష్టం జరిగితే తిరిగి ఆనష్టపరిహారం పొం దేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ పంట బీమా పథకాన్ని ఆగస్టు 15వ తేది లోగా ఈసేవా కేంద్రాల్లో గానీ, సచివాలయాల్లో గానీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ సూచించే సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు చందన, ప్రభ, రైతులు ఉన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు జూలై23 ప్రభాతవార్త** : కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఐసీడీఎస్ శాఖ ద్వారా మంజూరైన పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పది శాతం పనులు పురోగతిలో ఉన్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాల్లో 71 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో 60 పనులు పూర్తి కావడం వాటికి పేమెంట్ కూడా చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన 11 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అదేవిధంగా 46 కేంద్రాల్లో వాటర్ పైప్‌లైన్లు మంజూరు కాగా 34 పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. మిగిలిన 12 పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం కోవూరు పంచాయతీ పరిధిలో 148 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ పనులు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా లేగుంటపాడు పంచాయతీలో 38 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. గంగవరం పంచాయతీలో 33 లక్షల వ్యయంతో పైప్‌లైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయని, అదేవిధంగా జమ్మిపాలెం గ్రామంలో కూఆ 22.8 లక్షల వ్యయంతో పైప్‌లైన్ విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం చేపట్టే పనులంతా జలజీవన్ మిషన్ పథకం కింద పనులు సాగుతున్నాయన్నారు. ఈ పనులు పొందిన కాంట్రాక్టర్లు చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు.

## కళ్లపట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం



**కోవూరు జూలై23 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి కళ్ల పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందని ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థినికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా చేపట్టిన కంటి పరీక్షలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం ఈ పాఠశాలలో 700 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో 46 మందికి కంటి అద్దాలు అవసరమని ఆప్తమాలజిస్టులు గుర్తించారన్నారు. వీరందరికీ త్వరలో ప్రభుత్వం ద్వారా ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలిక్ అసిస్టెంట్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ కళ్లకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే విద్యార్థులు సంబంధిత కంటి వైద్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. కళ్లపట్ల ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## సైబర్ క్రైం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు జూలై23 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలా లకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలు కలిగిన ప్రతి ఒక్కరూ సైబర్ క్రైంపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కోవూరు సీఐ వి. సుధా కర్‌రెడ్డి అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఈ సైబర్‌నేరాలు ఎక్కువవుతున్నాయని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా గుర్తు తెలియని వ్యక్తులు ఏపీకే అప్లికేషన్‌ను బ్యాంక్ ఖాతా దారులకు పంపుతున్నారని, దానిని ఓపెన్ చేయగానే బ్యాంక్‌లోనే నగదు నిమి షాల్లోనే మాయమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాంక్ ఖాతా కలిగిన లబ్దిదారులు ఏపీకే అప్లికేషన్‌గానీ, గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీ చెప్పడంవంటి పనులు చేపట్టకూడదన్నారు. ఇప్పటికే జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉన్నారన్నారు

## సివిల్ సర్వీసెస్‌లో ఉత్తమర్యాంక్ సాధించిన ఉదయకృష్ణారెడ్డికి ఘన సత్కారం



**కావలి, రూరల్, జులై23, ప్రభాతవార్త:** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో 2010నుండి 2013 విద్యా సంవత్సరంలో బిఎ డిగ్రీ కోర్సును పూర్తిచేసి తర్వాత కాలంలో 2024వ సంవత్సరంలో జరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్‌ఇండియా స్థాయిలో 350వ ర్యాంక్‌ను సాధించిన ఎం ఉదయకృష్ణారెడ్డికి బుధవారం జవహర్‌భారతి డిగ్రీ కళాశాలలోని ఎస్ఆర్ఎన్ శంకరన్ సమావేశ మందిరంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల విన య్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయకృష్ణారెడ్డిని ఘనంగా దుశ్శాలువాలు,పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగ వి సుధాకర్‌రెడ్డి మాట్లాడా రు.ఉద య కృష్ణారెడ్డి చురుకైన,క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగ పాఠ్యాంశాలతోపాటు,ప్రతిరోజు గ్రంధాలయాన్ని సందర్శిం చడమే కాకుండ క్రీడలు,ఎన్ఎస్ఎస్ ఎన్‌సిసి,ఇలా కళాశాలలో ఉన్న అన్ని సదుపాయాలను సద్వినియోగ పరచుకోవడం జరిగిందన్నారు.అంచెలంచెల విశ్వాసంతో ఎంతో శ్రమకోర్చి సివిల్ సర్వీసెస్ పరీక్షలలో ఉత్తమర్యాంక్‌ను సాధించడం ఎంతో గర్వించదగిన విషయమని విద్యార్థులు ఆయనను ఆదర్శంగ తీసుకోవాలని తెలిపారు.విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.విశ్వోదయ ఆదర్శాలకు,ఆలోచనలకు ఉదయకృ ష్ణారెడ్డి ఒక ప్రతినిదిలాంటి వాడని తెలిపారు .కళాశాల ప్రన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడారు.ఉదయకృష్ణారెడ్డిని ఆదర్శంగ తీసుకొని మన విద్యార్థులు ఎంతోమంది అతనిలాగ తయారుకావాలని,రాణించాలని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్ మాల్యాద్రి మాట్లాడారు.నిర్దేసించుకున్న లక్ష్యానినన చేదించడానికి పేదరికం అడ్డుకాదని,కృషి, పట్టుదల కఠోరశ్రమలే పెట్టుబడిగ విద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని దీనికి ఉదాహరణ ఉదయకృష్ణారెడ్డని తెలిపారు.సన్మాన గ్రహీత,జవహర్‌భారతి కళాశాల పూర్వవిద్యార్థి నేటివిద్యార్థిలోకానికి స్పూర్తి అయిన ఉదయకృష్ణారెడ్డి మాట్లాడారు.నావున్నతికి కారణమయిన విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి(డిఆర్) కు ఎల్లవేళల రుణపడి వుంటానన్నారు.ఒక విద్యార్థి జవహర్‌భారతిలాంటి కళాశాలలో చేరినట్లయితే ఉన్నతశిఖరాలు అధిరోహించ దానికి సమగ్ర మానవుడిగ తయారుకావడానికి అవకాశం వుంటుందని తెలియజేశారు.జవహర్ భారతి ఎంతోమంది పేదవిద్యార్థులను గొప్పవాళ్ళుగ తయారు చేసిందని అన్నారు.విశ్వోదయ పాలకమండల సభ్యులు,విశ్రాంత అధ్యాపకులు,ప్రస్తుత అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది ,విద్యా ర్థిని,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## మార్టిస్ట్ పార్టీ నేత మృతికి సంతాపం



**బిట్రగుంట జూలై 23 ప్రభాతవార్త:** కేరళ మాజీ ముఖ్య మంత్రి మార్టిస్ట్ పార్టీ కురువృద్ధుడు అచ్యుతానంద(102) మృతికి సంతా పంగా మండల సిపిఎం కార్యాల యంలో బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. కమ్యూనిస్టు మార్టిస్టు పార్టీకి ఆయన చేసిన సేవల్ని వారు కొనియా డారు.సిపిఎం డివిజనల్ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పాల్గొన్నారు.

